ప్రచురణ యోగ్యమైనది

**భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము**

**సివిల్ అప్పీలేట్ అధికార పరిధి**

**సివిల్ అప్పీలు నెంబరు. 4696/2013**

**ఆర్. శ్రీనివాస్ కుమార్ ------. అప్పీలుదారు**

**మరియు**

**ఆర్. షమేత ........ ప్రతివాది**

**తీర్పు**

**ఎం.ఆర్. షా. న్యాయమూర్తి**

గౌరవ కుటుంబ న్యాయస్థానము , ప్రతివాది–భార్యకు వ్యతిరేకంగా విడాకుల డిక్రీ జారీ చేయుటకు తిరస్కరిస్తూ జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వును స్థిర పర్చుచూ, మరియు అప్పీలుదారు–భర్త దాఖలు చేసిన అప్పీలును కొట్టివేస్తూ, హైదరాబాదు నందలి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు దాఖలు చేయగా, అట్టి సి.ఎం.ఏ. నెం.4142/2003 నందలి తేది . 06-02-2012 నాటి సవాలు చేయబడిన తీర్పు మరియుఉత్తర్వుల వలన బాధితుడై మరియు అసంతృప్తుడై , ప్రస్తుత అప్పీలును అప్పీలుదారైనా భర్త, దాఖలు చేసినారు.

2. అప్పీలుదారు మరియు ప్రతివాదుల వివాహం తేది. 09-05-1993 నాడు జరిగినది. ఆ వివాహ బంధంలో , ప్రతివాది తేది. 29-08-1995 నాడు మగ బిడ్డకు జన్మ నిచ్చింది. కక్షిదారుల మధ్య అభిప్రాయ భేధములు ఉన్నట్లును , తెలియుచున్నది. మరియు అప్పీలుదారైనభర్త తనపట్లక్రూరత్వం జరిగినది అనితెలుపుచున్నాడు. 1997వ సంవత్సరం వరకు , అనేక పర్యాయములు, ప్రతివాదియైన భార్య , తల్లిదండ్రుల ఇంటి వద్దే ఉన్నది. 1999వ సంవత్సరములో , హైదరాబాద్ నందలి కుటుంబ న్యాయస్థానములో , ఓ.పి.నెం.157/1999గా ఉన్న విడాకుల దరఖాస్తును,అప్పీలుదారైనభర్త దాఖలు చేసినారు. ఈ దరఖాస్తు , 1955 , హిందూ వైవాహిక చట్టంలోని, సెక్షన్లు 13 ( 1) (ia) మరియు(ib) క్రింద, విడాకులు కోరుతూ , ప్రతివాదియైన భార్యకు విరుద్ధంగా దాఖలు చేసినాడు.ప్రతివాదియైన భార్య అతని పట్ల చూపినక్రూరత్వము నిరూపించుటలో , అప్పీలుదారైన భర్త విఫలమైనట్లు నిర్ణయిస్తూ ,కుటుంబ న్యాయస్థానము , విడాకుల అభర్థ్యనను కొట్టివేసినది. కుటుంబ న్యాయస్థానం కూడాపునరుద్ధరించ లేని వివాహ విచ్ఛిన్నముకారణముపై విడాకుల డిక్రీ జారీ చేయుటకు తిరస్కరించింది.

2.1 విడాకుల పిటిషన్ ను కొట్టివేస్తూ , తేది.04.09.2003లో , ఒ.పి.నెం. 157/1999 నందు , హైదరాబాద్ నందలి కుటుంబ న్యాయస్థానము జారీచేసిన ఉత్తర్వులు మరియు తీర్పు వలన వ్యధితుడై, అసంతృప్తి చెందిన అప్పీలుదారైనభర్త,హైకోర్టు నందు అప్పీలు దాఖలు చేసినారు. హైకోర్టు సమక్షంలో కూడా , పున:స్థాపనకు వీలులేని వివాహ విచ్ఛిన్నము కారణము పై , అప్పీలుదారైన భర్త విడాకుల డిక్రీని కోరినారు. సదరు అప్పీలును హైకోర్టు సవాలు చేయబడిన తన తీర్పు మరియు ఉత్తర్వుల ద్వారా కొట్టి వేసినది. అందువలన అప్పీలుదారైనభర్తఈ అప్పీలు వేయుట ద్వారా అప్పీలుదారుగాఈ కోర్టుముందు ఉన్నారు.

3. అప్పీలుదారైనభర్త తరపున హాజరౌతున్న గౌరవ సీనియర్న్యాయవాది , శ్రీ గురు కృష్ణ కుమార్ , కౄరత్వము విషయములో, క్రిందిరెండు కోర్టులు నమోదు చేసిన నిర్ధారణలను , తప్పు అని చెప్పుటకు ప్రయత్నాలు చేసినారు. అప్పీలుదారైనభర్తతరపున హాజరైన సీనియర్ న్యాయవాది శ్రీ గురు కృష్ణ కుమార్ అప్పీలుదారైనభర్త మరియు ప్రతివాదియైనభార్య గత 22సంవత్సరముల నుండి విడిగా ఉంటున్నారని, వివాహాన్నికొనసాగించడం అసాధ్యమైనదని , మరియు వివాహము యొక్క మనుగడకు ఎట్టి అవకాశము లేదని మరియు ఇది సరిచేయ వీలుకానంతగా విచ్ఛిన్నమైనదని,ప్రత్యామ్నాయ వాదనలు వినిపించిరి. అందుచేత , పునరుద్ధరించ వీలు కానంతగా వివాహ విచ్ఛిన్నం వున్నందున భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం అధికారములను వినియోగించి కూడా , వివాహాన్ని రద్దు చేయటం , విషయముల యోగ్యతలో ఇరుపక్షాలకు గణనీయమైన న్యాయంచేయుట వంటిదని, వాదన సమర్పించబడినది.

3.1 ప్రతివాదైన భార్య తరపున హాజరౌతూ గౌరవ సీనియర్ న్యాయవాది బలంగా సమర్పించినది ఏమనగా,వివాహం యొక్క పునరుద్ధరించజాలని వివాహవిచ్ఛినత కారణంగా వివాహాన్ని రద్దు చేయటానికి ప్రత్యామ్నాయ వాదనకు మద్ధతుగా , లెర్నడ్ సీనియర్ న్యాయవాది ,ఈ కోర్టు యొక్క ఈ క్రింది తీర్పులపై బలంగా ఆధారపడినారు:– దుర్గాప్రసాద్ త్రిపాఠి వర్సెస్ అరుంధతి త్రిపాఠి(2005)7ఎస్.సి.సి. 353 ;నవీన్ కోహ్లి వర్సెస్ నీలు కోహ్లి (2006) 4 ఎస్.సి.సి.558 ; సంఘమిత్ర ఘోష్ వర్సెస్ కాజల్ కుమార్ ఘోష్ (2007)2ఎస్.సి.సి.220 ; సమర్ ఘోష్ వర్సెస్ జయా ఘోష్ (2007)4 ఎస్.సి.సి.511: కె. శ్రీనివాసరావు వర్సెస్ డి.ఎ. దీప (2013) 5 ఎస్.సి.సి. 226; మరియు సుఖెందు దాస్ వర్సెస్ రీటాముఖర్జీ (2017)9. ఎస్.సి.సి.632.

3.2 అప్పీలుదారైనభర్త తరపున హాజరైన లెర్నడ్ సీనియర్ న్యాయవాది , శ్రీ గురు కృష్ణ కుమార్ , అప్పీలుదారైనభర్తకు వివాహ రద్దు డిక్రీ కనుక ఆమోదించబడినట్లయితే , ప్రతివాదియైన భార్యకు

సహేతుకమైన శాశ్వత భరణం చెల్లించుటకు అప్పీలుదారైనభర్త సుముఖంగా మరియు సిద్ధంగా వున్నాడని,కోర్టు సక్షమంలో కూడా వాదన సమర్పించినారు.

4. ప్రతివాదైనభార్య తరపున హాజరైన లెర్నడ్ న్యాయవాది శ్రీ జయంత్ కుమార్ మెహతా , ప్రస్తుత అప్పీలును తీవ్రంగా వ్యతిరేకించినారు . రాజ్యాంగములోని ఆర్టికల్ 142కి లోబడి అధికారము వినియోగించుటలో, పునరుద్ధరింప వీలు కాని విధమైన వివాహ విచ్ఛిన్నత కారణము మీద అప్పీలుదారు, ప్రతివాదుల మధ్య వివాహం రద్దు చేయుటకు ఇది తగిన కేసు కాదని , ఆయన తీవ్రంగా వాదన సమర్పించినారు.

4.1 పునరుద్ధరింపలేని వివాహ విచ్ఛిన్న కారణము మీద , కక్షిదారులలో ఏ ఒక్కరు అంగీకరించకపోయినా, మరియు అట్టి రద్దునకు ఒప్పుదలఇవ్వనట్లైతే , విడాకుల డిక్రీ మంజూరు చేయరాదని, ప్రతివాదియైనభార్య పక్షాన హాజరైన లెర్నడ్ న్యాయవాది తన వాదన బలంగా సమర్పించినారు. ఏ వ్యాజ్యములో , వివాహబంధంలోని ఇరుపక్షాలు ఆమోదించినట్లైతే మరియు/లేక ఒప్పుదల ఇచ్చినట్లైతే మాత్రమే అట్టి వివాహాన్ని రద్దు చేయవచ్చును , మరియుపునరుద్ధరింపలేని విచ్ఛిన్నమైన వివాహము కారణము మీద ,విడాకుల డిక్రీ జారీచేయవచ్చునని ,వాదన సమర్పించబడినది.

4.2పైన పేర్కొన్న ,వాద సమర్పణలు మరియు ఈ కోర్టు యొక్క ఈ క్రింది నిర్ణయములపై ఆధారపడుతూ ప్రస్తుత అప్పీలును కొట్టివేయాలని ప్రార్థించినారు:- చేతనదాస్ వర్సెస్ కుమాలా దేవి (2001)4 ఎస్.సి.సి., 250; విష్ణుదత్ శర్మ వర్సెస్ మంజుశర్మ (2009)6 ఎస్.సి.సి.379 ; హితేష్ భట్నాగర్వర్సెస్ దీప భట్నాగర్ (2011)5 ఎస్.సి.సి. ,234; దర్శన్ గుప్తా వర్సెస్ రాధికా గుప్తా (2013)9 ఎస్.సి.సి.1 ; మరియు మనిష్ గోయల్ వర్సెస్ రోహిణి గోయల్ (2010)4 ఎస్.సి.సి.393.

5. స ంబంధిత కక్షిదారుల యొక్క న్యాయవాదుల సుధీర్ఘ వాదనలను మేము వినినాము.

5.1 ప్రార ంభంలో, గమనించవలసిన దేమనగా , గత 22 సంవత్సరాలుగా అప్పీలుదారైన భర్త మరియు ప్రతివాదియైన భార్య ఇద్దరు విడివిడిగా నివసి ంచుచున్నారు. వివాహాన్ని కొనసాగించటానికి అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయని, మరియు ఇరుపక్షాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న కారణంగా, తిరిగి కలుసుకొను అవకాశం లేనట్లుగా కనుపించుచున్నది. అందువల్ల , అప్పీలుదారైన భర్త మరియు ప్రతివాదియైన భార్య వివాహము పునరుద్ధరించ లేనంతగా విచ్ఛిన్నమైనట్లు కనిపించుచున్నది. పైనచెప్పిన హితేశ్ భట్ నాగర్ కేసులో ఈ కోర్టు పేర్కొన్న దేమనగా వివాహాన్ని కాపాడుట

అసాధ్యమైనప్పుడు, మరియు ఆ విషయంలో అన్ని ప్రయత్నములు జరిగినప్పుడు ,వివాహము కొనసాగుటకు ఎట్టి అవకాశము లేనప్పుడు ,అది సరిచేయుటకు వీలు కానంతగా విచ్ఛిన్నమైనదని , ఎట్టి సందేహములేకుండా న్యాయస్థానము నమ్మినచో , అట్టి వివాహములు విచ్ఛిన్నమైనదిగా , న్యాయస్థానములురద్దు చేయవచ్చును.

5.2 నవీన్ కోహ్లీ(పైన చెప్పబడిన), కేసులో ఈ కోర్టు యొక్క త్రిసభ్యధర్మాసనము ఈ క్రింది విధంగా పరిశీలించినది:

"74... ఒకసారి ,సరిచేయుటకు వీలు లేనంతగా వివాహము విచ్ఛిన్నమైనపుడు, ఆవాస్తవమును గమనించకుండా వుండుట చట్ట రీత్యా అవాస్తవముగా వుండును, మరియు అది సమాజానికి మరియు కక్షిదారుల ప్రయోజనమునకు హాని కలిగించును. సుధీర్ఘ కాలంపాటు ఎడబాటు ఉన్నచోట వైవాహిక బాంధవ్యము సరి చేయుటకు వీలుకానిదిగా ఊహించుట సమంజసమైనది. చట్టబద్ధమైన బంధమైనదిగా బలపర్చబడినప్పటికీ, ఆ వివాహము కల్పితమైనదిగా ఉండును. చట్టం అట్టి బంధాన్ని తెంచుటకు నిరాకరించు సందర్భాలలో, వివాహము యొక్క పవిత్రతకు అది తోడ్పడదు. పైగా ఇరువురి భావాలు మరియు భావోద్వేగాలకు తక్కువ గౌరవాన్ని చూపిస్తుంది.

85. న్యాయస్థానములమరియుప్రతిఒక్క సంబంధిత వ్యక్తుల యొక్క బాధ్యత ఏమనగా , వీలైనంతవరకు, వీలైనప్పుడల్లావివాహము యొక్క ఉనికిని కాపాడాలి కానీ వివాహము పూర్తిగా నిర్జీవమైనసందర్భంలో,ఉనికే లేని అట్టి వివాహము నందలి ఇరువురిని శాశ్వతముగా కట్టి ఉంచుటకుప్రయత్నించుటలోఎటువంటి లాభము వుండదు.........."

86. ఇరుపక్షాలు , 10 సంవత్సరములకుపైగా విడివిడిగా నివసిస్తున్నారనేవాస్తవం దృష్ట్యాను మరియు అప్పీలుదారునకువ్యతిరేకంగా పైన చెప్పిన అనేక క్రిమినల్ మరియు సివిల్ ప్రొసీడింగులు అప్పీలుదారునకు వ్యతిరేకముగా , ప్రతివాది చేపట్టిన దృష్ట్యా మరియు అప్పీలుదారు , ప్రతివాదికి వ్యతిరేకముగా కొన్ని ప్రొసీడింగులు చేపట్టినదృష్ట్యా ఇరుపక్షాల మధ్య వివాహ బంధము సరిచేయుటకు వీలు కానిదైయున్నది. ఇరుపక్షాల మధ్య వివాహము నామమాత్రమే. ఉద్ధరించగలమనే ఆశ కూడా లేకుండావివాహము భగ్నమైపోయినది ప్రజా ప్రయోజనం మరియు సంబంధిత వ్యక్తులెల్లర ప్రయోజనము వాస్తవమును గుర్తించుటలో ఉండును మరియు , వాస్తవానికి, ముందుగానే చెల్లకుండా పోయిన దానిని నామ మాత్రంగా నుండి చెల్లని దానిగా ప్రకటించుటకు .........."

(ప్రాముఖ్యత ఇవ్వబడినది)

సమర్ ఘోష్ వ్యాజ్యములో అదేవిధమైన అభిప్రాయము వ్యక్తపర్చబడినది (పైన చెప్పబడిన):

అలాంటి వాస్తవా ంశములు మరియు పరిస్థితులలోనిదైన సుఖేందు దాస్ (పైన చెప్పబడిన) కేసులో ఈ కోర్టు రాజ్యాంగములోని విచ్ఛేదము 142 క్రింద అధికారములను వినియోగించుచూ , పునరుద్ధరించ లేని విధంగా విచ్ఛిన్నత కారణంగా,వివాహాన్ని రద్దు చేయాలని ఆదేశించారు.

6. భారత రాజ్యాంగములోని విచ్ఛేదము 142 క్రింద అధికారముల వినియోగములో కూడా , ఇరుపక్షాల సమ్మతి లేనిచో , తిరిగి పొందలేని వివాహ విచ్ఛిన్నం కారణముగా వివాహన్ని రద్దు చేయబడదు అని ప్రతివాదియైనభార్య తరపున వాద సమర్పణలకు , సంబంధించి , పైన పేర్కొన్న వాటిలో సారాంశము లేదు. వివాహానికి సంబంధించిన ఇరుపక్షాలు శాశ్వతంగా/మరియు లేదా విడాకులకు సమ్మతి, ఇచ్చినట్లైతేఆ సందర్భంలో,ఇరుపక్షాలు పరస్పర అంగీకారము ద్వారా, విడాకుల డిక్రీ కొరకు , దాఖలు చేయవచ్చును. ఇరుపక్షాలలో ఒకరు అంగీకరించని సమ్మతి ఇవ్వని సందర్భంలో మాత్రమే , ఇరుపక్షాల మధ్య గణనీయమైన న్యాయము చేయుటకు భారత రాజ్యాంగములోని అనుచ్చేదము 142 ప్రకారము , అధికారాలను వ్యాజ్యములోని వాస్తవాలు మరియు పరిస్థితులను పరిగణించి , అమలు పర్చవలసిన అగత్యమున్నది. ఏది ఏమైనప్పటికి అదే సమయంలో, భవిష్యత్తులో భార్య ఆర్థికంగా ఇబ్బంది పడకుండగా మరియు ఇతరులపై ఆధార పడాల్సినది లేకుండా ఆర్ధికంగా, భార్య ప్రయోజనము కూడా కాపాడవల్సిన అవసరమున్నది.

7. ఏ సందర్భంలో , వివాహము పూర్తిగా అసాధ్యమైనదో , మానసికంగా మృతి చెందినదో , సరిచేయుట వీలు కాదు , మరియు తిరిగి పొందలేనంత విచ్ఛిన్నమైనదని న్యాయస్థానము గ్రహించినట్లైతే వ్యాజ్యములోని వాస్తవములు కూడా విడాకులు మంజూరు చేయుటకు , చట్టప్రకారం కారణముచూపించనట్లైతే, అనేక వ్యాజ్యములతీర్పులలో ,ఈ కోర్టు భారత రాజ్యాంగము నందలి పరిచ్ఛేదము 142 ప్రకార ం, వివాహము రద్దు చేయుటకు స్వత సిద్ధ అధికారములను వినియోగించినది. ప్రస్తుత వ్యాజ్యములో , అంగీకరించినట్లు గానే , అప్పీలుదారైన భార్య మరియు ప్రతివాదైన భార్య 22 సంవత్సరములుగా విడిగా నివసిస్తున్నారు , మరియు ఇరుపక్షాలు కలసి జీవించటం సాధ్యము కాదు. అందుచేత , ప్రతివాదైన భార్యకు నష్ట పరిహారముగా అధిక మొత్తము శాశ్వత భరణము ద్వారా , ప్రతివాదైన భార్య శ్రేయస్సును కాపాడుతూ , మరియు ఇరుపక్షాల మధ్య వివాహాన్ని రద్దు చేయుటకు , భారత రాజ్యాంగములోనిపరిచ్ఛేదము 142 క్రింద అధికారములను వినియోగించుటకు ఇది ఒక బలమైన వ్యాజ్యము అనునది మా యొక్క అభిప్రాయము.

8. పైన పేర్కొన్న అంశముల దృష్ట్యా మరియు పైన పేర్కొన్న కారణముల వలన , వివాహం రద్దు కోరుతూ అప్పీలుదారైన భర్త దాఖలు చేసిన దరఖాస్తు ఇందు మూలంగా అనుమతించనైనది: అప్పీలుదారైన భర్త తరపున హాజరైన గౌరవ న్యాయవాది ఒప్పుకొన్నట్లుగా , గణించబడిన అధిక

మొత్తములో రూ,,. 20,00,000/-(ఇరువై లక్షల రూపాయలు) శాశ్వత భరణముగా , నేటి నుండి ఎనిమిది వారముల కాలము లోపల డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో , (ప్రతివాదియైనభార్యకు ప్రత్యక్షముగా చెల్లించు షరతుపై , భారత రాజ్యాంగము , పరిచ్ఛేదము 142 క్రింద అధికారములను వినియోగిస్తూ, అప్పీలుదారైన భర్త మరియు ప్రతివాదియైన భార్య మధ్య వివాహము రద్దునకు ఆదేశించనైనది. ప్రతివాదియైన భార్యకు పైన చెప్పిన శాశ్వత భరణము చెల్లించు వరకు , ఆమెకు చెల్లించు చున్న మనోవర్తి,అప్పీలుదారైనభర్త కొనసాగించవలెను.

9. పైన చెప్పబడిన షరతులపై అప్పీలు అనుమతించబడుతుంది. ఖర్చులు లేవు.

(సంజయ్ కిషన్ కౌల్)
.......... న్యాయమూర్తి

(ఎం. ఆర్. షా )
.......... న్యాయమూర్తి

న్యూఢిల్లీ,
అక్టోబర్ 04,2019.

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.